## తీగెలు లేని టెలిఫోన్ ద్వారా ప్రేమ తీగెల్లల్లుకున్న సరికొత్త ప్రేమకథ!

(గత సంచిక తరువాయి)

క్రొత్త సంవత్సరం మేం విజయ్ ఇంటిలో సెలిబ్రేట్ చేసుకొన్నాం. గోపాల్, అతని భార్యకూడా అక్కడ ఉన్నారు.

పన్నెండుకు పది నిముషాలు ముందుగా అందంగా అలంకరించబడిన టేబుల్ ముందు ఆసీనులయ్యాం. ఆ రోజు చాలా చలిగా వుంది. రూమ్ హీటర్ దగ్గరలో కూర్చున్నాను. ఒకళ్ళనొకరం కౌగలించుకొని నూతన వత్సర శుభాభినందనలు తెలుపుకొన్నాం.

పెద్దకథ

లవ్ స్టోరీ

# వినిపించనిరాగం

బి. యస్. రావ్

ఇలా అకేషన్ వచ్చిందంటే తప్పకుండా అమృతం వుండి తీరుతుంది. "నూతన సంవత్సరంలో మనవాడొక ఇంటివాడు కాగలందులకు నేను టోస్టు ప్రొపోజ్ చేయాలనుకొంటున్నాను." అని విజయ్ అన్నాడు. చేతులు పైకిలేచాయి. చీర్స్ అంటూ మొదటి రౌండ్ పూర్తయింది.

"న్యూ ఇయర్ హాలిడే తరువాత ఎక్కడ పని చేయాలనుకొంటున్నావు?" అని విజయ్ అడిగాడు.

"న్యూస్ పేపర్ ఆఫీస్‌లో" అన్నాన్నేను.

"నీవు సైన్స్‌ని వదలిపెట్టడం నాకు ఇష్టంలేదు. అయినా నీ మంచి గురించి నేను చెప్పడం ఏమిటి? ఆల్ ది బెస్ట్. డు వాటెవర్ యు లైక్." అని పియానోవైపు కదిలాడు విజయ్.

విజయ్ పియానోముందు కూర్చుని వాయించడం మొదలుపెట్టాడు. అతని భార్య కొన్ని పాటలు వినిపించింది. నాకు బాగా నచ్చిన పాట 'బృందావన మెందుకు యమునా తటి ఎందుకు నా ముందర నువ్వుంటే నందనవన మెందుకు?' 'పియానో' వాయిద్యం ఎక్సెలెంట్. టెలిఫోనులో వినిపించే వాయిద్యంతో పోల్చుకోలేకుండా ఉండలేకపోయాను. దానితోపాటు రూప గుర్తుకొచ్చింది. ఓ రూపా! నా ఎదుట నీవుంటే టెలిఫోన్‌తో అవస్థ ఎందుకు?

"నేను ఒకరికొరకు టోస్టు ప్రొపోజ్ చేయాలనుకొంటున్నాను" అని అన్నాను. అంతా నావైపు తిరిగారు. "ఇక్కడ మనమంతా ఉన్నాం. ఇలా కలుసుకోవడం మనందరికీ ఎంతో ఆనందం. కాని ఎవరో ఒంటరిగా ఉన్నవానిని గురించి ఆలోచించండి ఫర్ ఎగ్జాంపుల్. ఎ పోయింట్స్‌మాన్."

"ఎవరు ఈ పావకంలో పుడక" అని అడిగారు అంతా.

"పోయింట్స్‌మాన్" అని మళ్ళా అన్నాను. "అతను ఒంటరిగా తన కేబిన్‌లో కూర్చుని వుంటాడు. అతనికి రైల్వే టైంటేబుల్ గురించి పూర్తిగా తెలుసు. వచ్చే ప్రతి ట్రైన్‌ను అభినందించడానికి, చీకటిని చలిని లెక్కచేయకుండా వెళుతుంటాడు."

"నీ మాటలను బట్టి, ఓ చుక్క ఎక్కువైంది నీకు అనిపిస్తుంది." అని గోపాల్ అన్నాడు. ఆ మాటకు మిగిలిన వాళ్ళు అంతా నవ్వారు.

"నో....నో....ఈ సమయంలో గుర్తుకొచ్చిన ఆ పోయింట్స్‌మాన్‌ని నిందించాలి" అని విజయ్ అన్నాడు. ఆ మాటలకు అతనిభార్య నవ్వింది. నిశ్శబ్దం.... నేను ఇంకా సీరియస్‌గా ఉండడంచూచి "మనవాడు సీరియస్‌గానే చెబుతూ ఉన్నట్లుంది. పోయింట్స్‌మాన్ గురించి నవ్వడం మానేయండి" అని విజయ్ అన్నాడు.

అంతా గ్లాస్‌లను ఎత్తారు.

"నో, నేను పోయింట్స్‌మాన్ గురించి త్రాగుదాం అనలేదు. ఉదాహరణకు చెప్పానంతే. నేను మరొకరిగురించి త్రాగించాలనుకొంటున్నాను. ఆమె ఇపుడు రేడియో వింటూ వుండవచ్చు. ప్రపంచంలో వున్న అన్ని బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్స్ టైమింగ్స్ ఆమెకు తెలుసు. ఆ గదిలోనే ఆమె ప్రపంచం. మిగిలిన ప్రపంచానికి ఆమె ఒంటరి" అని ఒక్క గుక్కలో నా గ్లాస్ ఖాళీ చేశాను.


మిగిలిన వాళ్లు మెల్లగా, ఆశ్చర్యంతో ఒకరి నొకరు చర్చించుకొంటూ త్రాగారు.

* * *

నేను కారిడార్‌లోకి వెళ్ళి నంబర్ డయల్ చేశాను. రిప్లయి రాలేదు ఎంతసేపు నిరీక్షించినా. ఆమె ఎక్కడయినా న్యూయియర్స్‌డే సెలిబ్రేట్ చేసుకొంటూందేమో అనిపించింది. నేను రింగ్ చేస్తూనే వున్నాను పట్టువదలని విక్రమార్కుడిలా. ఉదయం ఒంటి గంటకు ఫోన్ చేసి ఇండియా టైమ్ ప్రకారం హాపీ న్యూయియర్ చెబుదామనుకొన్నాను. ఉదయం ఐదున్నర గంటలకు, బహుశా గ్రీన్‌విచ్ టైమ్ ప్రకారం అనుకొంటా, ఆమె గొంతు వినిపించింది.

"ఎ హాపీ న్యూయియర్ బై గ్రీన్ విచ్ టైమ్" అన్నాను. ఆమెకు అర్థం అయి





K. APPA RAO.

ఉండకపోవచ్చు. నేను వివరించడానికి ప్రయత్నించలేదు.

"ఓ ! మీరాండి. నేను ఇపుడే ఇంట్లోకి వచ్చాను."

"నాకు తెలుసండీ మీరిప్పుడే వచ్చారని. రాత్రంతా మీకు ఫోన్ చేస్తూనే వున్నాను."

"నేను నా స్నేహితురాలింట్లో ఉన్నాను."

"దట్స్ నాట్ ఇంపార్టెంట్. మనం ఇప్పుడు కొత్త సంవత్సరంలో ఉన్నాం. కొత్త సంవత్సరంలో మీకో మంచి విషయం చెప్పాలనుంది."

"చెప్పండి."

"ఐయామ్ మాడ్లీ ఇన్ లవ్ విత్ యు."

"ఎ ప్లెజంట్ సర్‌ప్రైజ్ ఇన్ ఎర్లీ అవర్స్ ఆఫ్ ది న్యూ యియర్" అని అంది నవ్వుతూ.

"ఇటువంటి అకేషన్స్‌లో నాకు సరిగా మాటలు రావు. అయినా ధైర్యం చేసి చెబుతున్నాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. ఇంతకుముందు ఎవరినీ ప్రేమించలేదు. మీరు లేకుండా నా జీవితాన్ని ఊహించుకోలేకపోతున్నా."

"ఈ మాటలు మీరు ఏ స్థితిలో వుండి అంటున్నారో ఏమో. వినడానికిమాత్రం చాల ఆనందంగా వున్నాయి."

ఇదే మొదటి సారను కొంటా. మా మాటలు కొలతలు లేకుండా సాగిపోతున్నాయి.

"మనదొక అద్భుతమైన ప్రేమ టెలిఫోన్ మీద నడచిన ప్రేమ" అనిఅన్నాను.

"కాని యిది వన్ సైడ్ లవ్. నేను మొదటనే చెప్పాను మీకు. మీరు నాకు ఫోన్ చేయవచ్చు కాని. నేను మీకు ఫోన్ చేయలేనని."

"అందువలననే మిమ్మల్ని చూడా లనుకొంటున్నాను. చెప్పండి యెక్కడ వుంటున్నారు మీరు. ఇపుడే పరుగెత్తుకొని వచ్చేస్తా."

"ఐ బెగ్ యు" అని దీనంగా బాధతో అంది. "ఈ ఆనందాన్ని దూరంచేయవద్దు. మరల మీరు ఇటువంటి ప్రతిపాదనలు తీసుకొని వస్తే మీతో ఇక టెలిఫోన్‌లో మాట్లాడను," కొంత సేపాగి మరల అంది. "మీకు టెలిఫోన్ ద్వారా ఎంతో దగ్గర య్యాను. నా భర్త చనిపోయిన తర్వాత ఇలా ఆనందంగా మాట్లాడటం మీతోనే."

క్షణకాలం విస్తుపోయాను ఆమె వితంతువు అని తెలిసి.

* * *

జనవరి మూడు నుంచి నా కొత్త ఉద్యోగంలో జాయిన్ అయ్యాను. ఆ రోజంతా చాల బిజీగా వున్నాను ఎడిటింగ్ చేయడంలో. ఆ రోజు సాయంకాలం మా ఎడిటోరియల్ బోర్డ్ సెక్రటరీ నాకో మాన్యుస్క్రిప్ట్ ఇచ్చి, "రేపు ఉదయానికి టైపు చేయాలని టైపిస్ట్‌తో చెప్పండి" అని నాతో అన్నాడు. ఆయన ఆఫీస్

గదిఎంట్రెన్స్ ముందు స్టాఫ్ మెంబర్స్ టెలిఫోన్ నంబర్స్ లిస్ట్ వ్రేలాడగట్టబడి ఉంది. యాంత్రికంగా ఆ నంబర్స్‌వైపు నా దృష్టి సారించేను. హఠాత్తుగా ఒక నంబర్ దగ్గర ఆగిపోయింది నా దృష్టి. ఇది నాకు బాగాపరిచయంఅయిన నంబర్. ఈ నంబర్ ఇక్కడకు ఎట్లా వచ్చిందని ఆశ్చర్యపోయాను.

"ఈ ఉష ఎవరండి?" అని సెక్రటరీని అడిగాను.

"మన టైపిస్ట్. మీరు మాన్యుస్క్రిప్టు టైప్‌కి ఇచ్చారుగదా. ఆమే ఉష." అని అన్నారు.

నేను కిటికీగుండా చూశాను. ఆ టైపిస్ట్ కిందకి నడిచిపోతూ ఉంది మెట్లపై నుండి క్లిక్.... క్లిక్‌మని శబ్దం చేసుకొంటూ. ఆమెవి నల్లటికళ్ళు. అందమైన కనుబొమలు. నాకు తెలుసు ఆమె షూ నంబర్ ఏడు అని.

నిజానికి ఇదొక సిండ్రెల్లా కథలాగ కనిపిస్తూవుంది. ఐ యామ్ డామ్ లక్కీ. అదృష్టవశాత్తు ఈ ఆఫీస్‌లో పడ్డాను. నా గురించి ఆమెకు తెలియదు. నాకు ఈ విషయం ఆమెతో చెప్పాలని చాలా ఆత్రంగా వుంది.

* * *

ఆ రోజు సాయంకాలం తొందరగా ఆమెకు ఫోన్ చేశాను. రిప్లయి రాలేదు. "నెవర్ మైండ్" మామూలు టైమ్‌కే ఫోన్ చేద్దాం అనుకొన్నాను.

ఆ రాత్రి ఆమెకు ఫోన్ చేశాను.

"హల్లో. కొద్ది గంటలముందు మీకు ఫోన్ చేశాను."

"అంత తొందరగా యెందుకు ఫోన్ చేశారు? అపుడు నేను నా స్నేహితురాలింట్లో వున్నాను.

నేను చాల యెక్కువ పని చేయాల్సి వచ్చింది. చేస్తూ కూర్చున్నా."

"ఏ విధమైనపని?" ఏమీ తెలియనట్లు అడిగా.

"మా కొత్త చీఫ్ కొంత పని యిచ్చాడు. అది యింటికి తీసుకురావలసి వచ్చింది."

"న్యూ చీఫ్?"

"అవునండి. ఈ రోజే మా కొత్త చీఫ్ జాయిన్ అయ్యాడు."

"ఏ విధంగా ఉంటాడండీ?" అని అడిగా నవ్వును ఆపుకొంటూ.

"సో.... సో.... నాకు అతనంటే ఇష్టం లేదు. అపియరెన్స్‌ని బట్టి మనిషిని అంచనా వేయడం కష్టం. అయినా మొదటి అభిప్రాయాన్నిబట్టి అతను మంచివాడో, చెడ్డవాడో నిర్ణయించడం చాలా కష్టం."

నేను బాగానే వుంటానని స్నేహితులంటారు. మరి తనకేమో నచ్చలేదంటుంది. డామ్ ఇన్‌సల్ట్.

"అతనిలో మీకు ఏ విషయాలు నచ్చలేదండి?"


"ఓ నథింగ్ మచ్. మొదటిఅభిప్రాయాలెపుడూ లోపరహితంగా వుండవు. అతను మంచివాడే కావచ్చు. డిగ్నిటీ మైంటైన్ చేస్తాడు. మంచి పొడవు, దానికి తగ్గ పర్సనాలిటి, ఇతరులను యిట్టే ఆకర్షించే ఆ చూపు. కాని ఓ పాలు గర్వమెక్కువ అతనికి. అతని గొంతుకూడా నిజంగా బాస్‌కి వుండాల్సినట్లుగానే వుంటుంది. "టైప్ దిస్ బై మార్నింగ్" అని అంటే యెదురు చెప్పడానికి గొంతు పెగలదు."

తను చేస్తున్న పని గురించి అనుకోకుండా బయటపడింది. నేను క్రాస్ క్వశ్చెన్స్ వేయదలచుకోలేదు. ఆమె చెప్పిన దానికంటే నాకు యెక్కువే తెలుసు.

"మరి మీ సంగతేమండీ? మీకు కొత్త ఉద్యోగమేమయినా వచ్చిందా?"

"లేదండి. నేను మా బాస్‌తో కాంట్రవర్సీ అయ్యాను. అంచేత అక్కడే పని



కొద్ది కాపీలే వున్నాయి!
త్వరపడండి!
అపురూపం-అద్భుతం-దివ్యశక్తి రహస్యం
అంబడిపూడి
"మోహినీ శక్తి"
చేతబడులు, పెట్టుడు మందులు,
వశీకరణం (మెస్మరిజం), ఆకర్షణ శక్తి
క్షుద్ర శక్తులు, దెయ్యాలు, భూతాలు
తంత్ర మంత్ర టక్కు టమారాలు
నేర్చుకోడానికి, మందులు, మంత్రాలు
తాయత్తులు ఎలా చేయాలి?
ఏమి చేయాలి?
వివరాలతో... వెల: రూ. 10/-
• హిప్నాటిజం ........ రూ. 4/-
• సంకల్ప బలం ...... రూ. 5/-
• మీరూ మీ శక్తి... రూ. 10/-
✻ రూ. 36/- పంపిన వారికి రిజిష్టర్డ్ పోస్టులో
పై నాలుగు పుస్తకాలు పంపుతాము.
వి.పి.పి ద్వారా పంపబడదు.
జలజ ప్రచురణలు
విజయవాడ - 3.

## వధువు కావలెను

తూర్పు గోదావరి జిల్లాలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలో ఆటోమొబైల్ ఇంజినీరుగా పని చేయుచు నెలకు రు. 800/-లు జీతం సంపాదించుచున్న కమ్మ కులమునకు చెందిన యువకునకు (29) అదే కులమునకు చెందిన విద్యావంతురాలైన చక్కని అందమైన వధువు కావలెను. పాస్‌పోర్ట్ సైజు ఫొటో పంపుతూ వెంటనే సంప్రదించగోర్తాము.

C/o Box No–1120.
C/o 'ఆంధ్రజ్యోతి'
సచిత్ర వారపత్రిక, విజయవాడ-10

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం
దురభ్యాసములకు లోనై.
దాంపత్యసౌఖ్యం పొందలేనివారికి
హెర్నియా, చర్మవ్యాధులకు
పోట్లు ద్వారా వరి బీజం (బుడ్డ)
ఇస్నోఫీలియా! ఉబ్బసం (దమ్ము)
జీర్ణాశయ (గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల
వ్యాధులకు ఆపరేషన్ లేకుండా
చికిత్స చేయబడును. -రండి
డా॥ దేవర
5/1 బ్రాడీపేట, గుంటూరు. A.P.

చేయదలచుకొన్నాను" ఏదో అంతర్గత శక్తిచేత నిజం చెప్పలేకపోయాను.

* * *

మరునాడు ఉదయం మొదటిసారిగా ఆమెను పరిశీలించాను. నిన్న సాయం కాలం ఆమె ముఖారవిందం ఎ స్పెషల్లీ ఔట్‌స్టాండింగ్‌గా కనిపించలేదు. కాని ఆమెలో వింత ఆకర్షణ కనిపిస్తూవుంది.

ఆమె టైప్‌చేసిన పేజీలను పరిశీలించడం మొదలుపెట్టాను. దొంగతనంగా ఆమెను గమనిస్తూనే వున్నాను. ఎదురుగా కనిపిస్తున్న ఈ ఉషకు, టెలిఫోన్ ద్వారా బాగా పరిచయం అయిన ఆ రూపకు ఏమయినా సమన్వయం కనిపిస్తుందేమోనని.

ఆమెతో నవ్వుతూ మాట్లాడడం, మృదువుగా ప్రవర్తించడం, చిన్న చిన్న తప్పులు ఉపేక్షించడం. ఇవన్నీ నాకు తెలియకుండానే జరిగిపోతున్నాయి. నాలో కలిగిన ఈ మార్పుని ఈమె గమనిస్తుందా? తెలిసికోడానికి మరల రాత్రి టెలిఫోన్ కాల్ వరకు వేచి వుండాల్సి వచ్చింది.

* * *

"నేనపుడే చెప్పాను కదండీ, మొదటి ఇంప్రెషన్స్‌ని బట్టి మనుషులను అంచనా వేయకూడదని. అతను ఎంత మంచిగా ప్రవర్తిస్తున్నారనుకొన్నారు. హి టర్న్‌డ్ టు బి సచ్ ఎ నైస్ జెంటిల్‌మన్."

"డోన్ట్ హర్రీ టు జడ్జ్ బై సెకెండ్ ఇంప్రెషన్స్ ఆల్సో. అవి కూడా మనిషిని మోసం చేయవచ్చు."

"నో.... నో.... నిన్న అతని కళ్ళలోకి చూడలేకపోయాను. కాని ఇవాళ చూడగలిగాను."

అరే. నిన్నంతా ఆమెను గమనిస్తూనే వున్నాను. నాకు తెలియకుండా అంత పరిశీలనగా చూసిందా నన్ను. అని ఆశ్చర్యపోయాను.

"దె ఆర్ సో క్లియర్, డీప్, అండ్ క్లెవర్" అంటూ వర్ణించడం మొదలు పెట్టింది.

"ఐ యామ్ ఆల్‌రెడీ బిగినింగ్ టు ఫీల్ జెలస్" అన్నాను.

* * *

ఆ విధంగా మా మధ్య ఆ గేమ్ ప్రారంభమయింది. దాని పర్యవసానమేమిటో నాకు ముందుగానే తెలిసిపోయింది. నా గురించి ఆమెకు ఏమాత్రం అనుమానం రాలేదు. నేనింక చేయగలిగిందేమీ లేదు. సంఘటనలు వాటంతటవే యాదృచ్ఛికంగా, నా కంట్రోల్ లేకుండా జరిగిపోతున్నాయి. పోస్ట్‌బాక్స్‌లో పడేసిన లెటర్‌లాగ.

## సంగీతం

సంగీతానికి కళ్ళులేవు
రైల్లో అడుక్కుంటుంది
పైసకోసం బస్సులో బతిమాలు
కుంటుంది
చిడతల మధ్య చిక్కుకుపోతుంది

సంగీతానికి కాళ్ళులేవు
రోడ్డు ప్రక్క దుమ్ములో పరిచిన
మురికి గుడ్డముక్కపై విసిరే చిల్లర
కోసం
తాళాల్తో రాంభజన చేస్తుంది

సంగీతానికి శాంతి లేదు విశ్రాంతి లేదు
గుప్పెడు బియ్యంకోసం
ప్రతి గుమ్మం ముందూ
గొంతు చీల్చుకుంటుంది

దేశమే సంగీతం
ఏకస్వర సంగీతం
బీభత్స భిక్షుకస్వరం

తమ గొంతులో ఈ స్వరం ఎవరు
కుక్కారో
తెలియని అంధ భిక్షుక స్వరం
ఆసన్నమైంది
ఈ స్వరకర్తలెవరో తెలుసుకోవలసిన
సమయం.

— నగ్నముని

ఈ గేమ్‌కికూడా ఎన్నో కాంప్లికేషన్స్ ఉన్నాయి. హేండ్‌కర్చీఫ్‌తో మౌత్‌పీస్ కవర్ చేసినంతమాత్రాన నన్ను గుర్తుపట్టకుండా ఉంటుందా? నా వకాబ్యులరీ, ఎక్స్‌ప్రెషన్స్, నా ఏక్సెంట్ మార్చుకోవలసి వచ్చింది. నేను ప్రవర్తించే తీరు, అన్నిటికంటే కష్టమయిన నా మెంటాలిటీ, నా స్వరూపాన్ని కూడా మార్చుకోవాల్సి వచ్చింది. పనిచేస్తున్నపుడు నేను వేరే మనిషిగా ప్రవర్తించడం మొదలుపెట్టాను. హుందాతనం అలవరచుకొన్నాను. ఇపుడు నన్ను అంచనా వేయడం కొంచెం కష్టమైన పనే.

ఆమె ఫోన్‌లో నా ముఖకవళికలను, నా

## జోకాభిరామాయణం

ఒక వాటాలోంచి ఏవేవో చప్పుళ్ళు వినపడుతున్నాయి. ఎంతకీ వాళ్ళు ఆపకపోయేసరికి పక్క వాటాలో వున్న ఒకాయన పోలీస్ రిపోర్టు ఇచ్చివచ్చాడు. పోలీస్ వచ్చి. తలుపులు తియ్యమని అరిచాడు. ఎంతకీ తియ్యలేదు. నేను పోలీస్ని- వెంటనే తలుపులు తెరవండి అన్నాడు. కొంచెం సేపటికి తలుపులు తెరుచుకొన్నాయి. అప్పుడు పోలీస్ ఈ ఇంటికి యజమాని ఎవరని అడిగాడు. తలుపులు తెరిచినవారు ఒకరి ముఖాలు ఒకరు చూసుకొని పోలీస్‌తో "అదే ఇంకా తేలలేదు. మీరు కొంచెం సేపయ్యాకరండి" అని మళ్ళీ తలుపులు వేసుకొన్నారు.

❁

తోటలో ఒక పిల్లవాడు చెట్టెక్కి కాయలు కోస్తున్నాడు. ఇది చూసి తోటమాలి 'ఒరేయ్ చెట్టు దిగుతావా లేదా ?' అన్నాడు. అప్పుడు ఆ పిల్లవాడు ససేమిరా దిగను పో అన్నాడు. తోటమాలి 'వుండు ఇంటికి వెళ్ళి మీ నాన్నకు చెప్పి వస్తాను' అన్నాడు. ఆ పిల్లవాడు 'ఇంట్లో మా నాన్న లేడు' అన్నాడు. తోటమాలి! 'మరి మీనాన్న ఎక్కడున్నాడు' అడిగాడు ఆ పిల్లవాడిని. అప్పుడు ఆ పిల్లవాడు: 'ఇదిగో ఈ ప్రక్క చెట్టు మీదే వున్నాడు' అన్నాడు.

❁

పెళ్ళి జరిగిపోయింది. అప్పగింతలు జరుగుతున్నాయి. పెళ్ళికూతురు అన్నయ్య వచ్చి పెళ్ళికొడుకుతో 'బావగారు, నా చెల్లాయిని చాలా గారాబంగా పెంచాను. ఏమైనా తప్పులు చేస్తే మన్నించండి. మా చెల్లాయి చాలా అమాయకురాలు. ఇక మీరే అన్నీను.' అన్నాడు దుఃఖందిగమింగుతూ.

పెళ్ళి కొడుకు : అబ్బే మీరేం బాధపడకండి బావగారు. మీ చెల్లాయిని నా చెల్లాయిగా చూసుకుంటాను సరేనా అన్నాడు.

—జె. సత్యనారాయణరావు

❁

సుబ్బూ, ఈ లెటర్ తీసుకెళ్ళి మీ పెద్దక్క రాణీకియ్ - అన్నాడు శేషగిరి.

"మా పెద్దక్క రాణీ ఊళ్ళోలేదుగా!"

"పోనీ మీ చిన్నక్క గీతకియ్."

—ఎన్. హేమగిరిబాబు, పలమనేరు

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

కొత్త సీరియల్ !

యువతీ యువకులకు మానసోల్లాసం !

ప్రణయ జీవిత గీతానికి కొత్త పల్లవి !

కథానాయకి దీప్తి కథన కుతూహలరాగం!

"చక్రబంధం"

రచన : శ్రీమతి (కోగంటి) విజయలక్ష్మి సెల్వరాజ్

19-6-81 సంచిక నుంచి ప్రారంభం !

అభినయాలను, నా కదలికలు, సంజ్ఞల గురించి, నేను మాట్లాడే తీరు గురించి, ఎముకకు ఎముక, మాంసానికి మాంసం డిసెక్ట్ చేసినట్లుగా ఎంతో సున్నితంగా ఎనలైజ్ చేస్తూ మాట్లాడుతుంది. నిజానికి అప్పుడప్పుడు నేను కావాలని ఆమెను ఈ విధమైన సంభాషణలలోకి లాగుతుంటాను.

* * *

ఈ మధ్య నా ప్రమేయం లేకుండానే ఆమె అనిల్ గురించి మాట్లాడటం మొదలు పెట్టింది. ఆమె గంటల తరబడి అనిల్ గురించి నాతో మాట్లాడుతుంది. కాని నా గురించి అనిల్‌కి ఒక్క మాటయినా చెప్పదు. నిజానికి ఆమె టెలిఫోన్ లైఫ్ గురించి ఎవరికీ తెలియదు. ఇలా నన్ను ఉపేక్షించి మాట్లాడడం నాకు అప్పుడప్పుడు అంతులేని వ్యధను కలిగిస్తూ వుంటుంది. ఆమె అనిల్‌తో ప్రియమైన, ఎప్పటికీ చెరిగిపోని బాంధవ్యాన్ని పెట్టుకొంది.

అంచేత నాలో ఒక వింత కాంప్లెక్స్ మొదలయింది. నేను నన్ను అనిల్‌ని అనుకొంటే ఆమెకు సునీల్‌తో వున్న రాత్రి టెలిఫోన్ జీవితం గురించి జెలసీ ఫీలవుతున్నాను. సునీల్‌గా అనుకొంటే, ఆమె టెలిఫోన్‌లో పదే పదే అనిల్ గురించి మాట్లాడడంతో నాలో ఇరిటేషన్ కలిగిస్తూ ఉంది.

* * *

మనం చాలా కాలంనుంచి పరిచయస్తులంకదా. మనం ఒకరినొకరు నువ్వు అని పిలుచుకొంటే బావుంటుందని ఓసారి సజెస్ట్ చేశాను.

"ఆల్‌రైట్, అలాగే" అని రిసీవర్‌లో వినిపించింది.

వింబుల్డన్ ఐదవసారి గెలిచిన 'బోర్గ్' కూడా అంత ఆనందపడి ఉండడు. అనిల్‌కి ఆ అదృష్టం లేనందుకు బహుశా ఇది అనిల్‌గా నాలో ఉన్న అంతర్గత కోరికేమో స్వయంగా తీర్చుకోడానికి ధైర్యంలేక ఈ విధంగా తీర్చుకోవలసి వచ్చింది మూడో మనిషిలో.

"అతనంటే మీకు చాలా ఇష్టం అనుకొంటాను."

"ఎలా తెలుసు మీకు ?" అంది సిగ్గుపడుతూ. "బహుశా అతనికి నేనంటే ఇష్టమేమో" అంది చమత్కారంగా.

నాకు కోపం వచ్చి రిసీవర్ కింద పెట్టేసి కొద్ది రోజుల వరకు ఫోన్ చేయలేదు.

[ఇంకా వుంది]

